| | |
|---|---|
| **శ్రీ రమణ జ్యోతి** | **Sri Ramana Jyothi** |
| మార్చి 2018 | March 2018 |
| ఈ సంచికలో ... | IN THIS ISSUE ... |


| | | | |
|---|---|---|---|
| 1. | **డా॥ కే.యస్. గారి 46వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | **3** |
| 2. | **శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు** | మల్లాది ఫణిమాల | **10** |
| 3. | **శ్రీరమణ దివ్య సుచరిత గేయ నామావళి** | ఓబళాపురం రామప్రసాద్ | **13** |
| 4. | **జిన్నూరు శ్రీ నాన్నగారు** | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | **16** |
| 5. | **శ్రీ భగవాన్ పాద సన్నిధిలో** | జి. శ్రీహరిరావు | **20** |
| 6. | **త్రిపుర రహస్య - హేమలేఖ వృత్తాంతం** | శ్రీవత్సన | **24** |
| 7. | **A Sloka For Invoking The Presence** | S. Sankaranarayanan | **30** |
| 8. | **I and 'I-I' - (Part 2)** | David Godman | **35** |
| 9. | **Sadhana Amidst Daily Life** | V. Krithivasan | **41** |
| 10. | **Vallimalai Sachidananda Swami** | | **46** |



**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**



**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# ఆత్మజ్ఞానం, నిస్వార్థ సేవ, సమభావతుల్యత

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 46వ ప్రవచనం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## ఆత్మజ్ఞానం

మన ఇంట్లో పూజ, హోమం లేదా వేద పారాయణం వంటివి జరుగుతుంటే, గృహ వాతావరణం మారిపోతుంది. మనం వాటిలో పాల్గొనక పోయినప్పటికి, ఏదో ఒక ప్రశాంతత కలుగుతుంది. ఇక దేశంలో నవరాత్రి వంటి పండుగలప్పుడు మొత్తం అన్ని చోట్ల, అలాంటి వాతావరణం ఏర్పడడంతో, మనలో చెప్పలేని మానసిక శాంతి ఏర్పడుతుంది. అటువంటి ప్రత్యేక పరిస్థితులలో మనసును నిశ్చలంగా వుంచుకొనడానికి మంచి అవకాశం వస్తుంది. దేవాలయ సందర్శన కాలంలో కూడ అదే వాతావరణం చూస్తాము.

ఎక్కువగా గ్రంథపఠనం చేస్తేనే, ఎన్నో తత్త్వశాస్త్రాలను అభ్యసిస్తేనే మన జ్ఞానం పెరుగుతుంది, తెలివిగలవాళ్ళం అవుతామన్న భావన సరియైనది కాదు. అటువంటి జ్ఞానమొక్కటే మానసిక ప్రశాంతతకు తోడ్పడదు. మనం మామూలుగా అనుకొనే 'చదువు'తో జ్ఞానం అధికమవుతుందన్నది కూడ నిజం కాదు. ఆ మాటకొస్తే, శ్రీరామకృష్ణ ఇంచుమించు నిరక్షరాస్యులు. ఏసుక్రీస్తు ఏ పాఠశాలకు, కాలేజికి వెళ్ళారు? భగవాన్ రమణ మూడవ ఫారం వరకే చదువుకున్నారు. అవన్నీ ఆత్మవిద్యకు సంబంధించి

నవి కావు. ఆత్మవిద్య భగవంతుని కృపతో లభించేది. అందులో అన్ని విద్యలూ ఇమిడి వున్నాయి. ఎన్నో విషయాలు తెలుసుకోవాలనే ఆదుర్దా వున్న కొద్దీ, మానసిక ఆందోళన ఎక్కువవుతుంది. ఇతరులతో పోటీ పెంచుకోవాలనిపిస్తుంది. ఆ తత్వము ఎక్కువైతే, ప్రశాంతత లోపిస్తుంది. మన గురించి ఎక్కువగా తెలుసుకోవాలంటే మనం మన లోపలి విషయాలను తెలుసుకోవాలి. అది పుస్తకాల ద్వారా లభించదు. అదే ఆత్మ విద్య.

శంకరాచార్యులకు తెలియని విషయం ఏముంది? అంతగా శాస్త్రాలను ఔపోసన పట్టినవారు శాస్త్ర పఠనాలతో దిగ్భ్రమలకు లోను కావద్దన్నారు. 'శబ్దజాలం చిత్త భ్రమణ కారకం' అన్నారు. ఆ 'మహారణ్యం'లో చిక్కుకుంటే, అంతులేని ఆవేదనే మిగులుతుందన్నారు. అందుకే 'చదువుకాదు', 'అనుభవం' ముఖ్యం అని చెప్పారు. ప్రతి ఒక్కరమూ 'నేను, నేను' అనడం చూస్తాము కాని, ఆ 'నేను' ఎవరో తెలుసుకోమన్నారు. ఇంతకూ నిద్రపోతున్నప్పుడు శరీరం, మనస్సుల స్పృహ లేని పరిస్థితుల్లో కూడ 'నేను' బాగా నిద్రపోయాను అని అంటామే, అలా నిరంతరం వుండే ఆ 'నేను' ఎవరు?

## మోక్ష వాంఛ

దైవానుగ్రహం వల్లనే అతి ప్రధానమైన మూడు పరిస్థితులు ఏర్పడగలవని అన్నారు శంకరాచార్యులు - మనుష్యత్వం,

ముముక్షత్వం, మహాపురుష సమాశ్రమము. మనుష్య జన్మ ఎంతో సుకృతం చేసివుంటేనే లభిస్తుంది. ఇక ముముక్షత్వం అంటే మోక్షవాంఛ. మామూలు పరిభాషలోనైతే (కోరికలు లౌకిక వాంఛల ప్రసక్తి వస్తుంది) ఏ బంధము లేకుండ స్వతంత్రంగా వుండడమనే కోరిక. సాధారణంగా మనకు ఇంకొకరి ప్రమేయం లేకుండ, పూర్తిగా మన ఇష్టం వచ్చినట్లు చేయగలగాలని ఇష్టపడతాం. ఏ విషయంలోను అదుపులేకుండ ప్రవర్తించాలని అనుకొంటే, అది వీలు కాదు. సమాజంలో ఇతరులను ఇబ్బంది పెట్టడం కుదరదు. ఎంత ధనికుడైనప్పటికి, లౌకిక వ్యవహారాలు నడపాలంటే ప్రభుత్వం లేదా నిర్దేశిత సంస్థల కట్టుబాట్లను పాటించవలసి వస్తుంది. ఎన్నో పరిస్థితులలో ఇతరులపై ఆధారపడవలసి వస్తుంది కూడ. రోడ్డు మీద స్వంత కారులో ప్రయాణిస్తున్నప్పటికి, రవాణా నియమాలను అధిగమించడానికి వీలు లేదు. ఇతరుల సౌకర్యాలకు ఇబ్బంది కలిగించే హక్కు ఎవ్వరికీ వుండదు. పూర్తి స్వతంత్రత అసాధ్యం.

మోక్షం, విముక్తి అంటే యథార్థంగా చెప్పాలంటే, కోరికల నుండి విముక్తి. శంకరాచార్యులు అన్నట్లు నిజమైన స్వతంత్ర మంటే, మనసు నుండి స్వతంత్రతను కోరుకొనవలసినది. లౌకిక వాంఛలు ఎల్లప్పుడూ ఈ ప్రపంచానికి సంబంధించిన విషయా లతో ముడిపడివుంటాయి. ధనవాంఛను తీర్చడం అసాధ్యం. తగినంత ఇచ్చేవారున్నప్పటికి, దానిని తీర్చడం వీలు కాదు. ఇక కొందరి విషయంలో విపరీతమైన కోర్కెలకు కూడ అవకాశం

వుంటుంది. తనకు కావలసిన ధనం ఇచ్చి, ఇతర ప్రాపంచిక కోర్కెలను తీర్చే నాధుడు ఎదురైనప్పటికీ, మరొక అవాంఛనీయ మైనది తలెత్తుతుంది. నాకు అన్నీ ప్రసాదించడం సరే, ఎదుటివారి కెవ్వరికీ అవి రాకుండ చూడమని దేవుడిని ప్రార్థించే ఘనులు వుండకపోరు. అంటే కోర్కెలకు అంతులేదా? కోరికలను కలిగించేదీ, అధికం చేస్తూపోయేదీ మనసు. దానిని అదుపులో వుంచినవారు చక్రవర్తితో సమానులు.

భగవాన్ రమణులు ఎన్నో సంవత్సరాలపాటు, ఏమీ లేకుండ, భిక్షనే ఆధారంగా చేసుకుని జీవించారు. అందుకే మనసును అధిగమించిన వారికి దుఃఖము, బాధ, అన్నవి ఒక స్థాయి వరకే వుంటాయి. అది తెలుసుకున్నవారికి ఈ ప్రపంచం లోపరహితమైనదిగా అర్థ మవుతుందని భగవాన్ చెప్పారు. మనం, మన కుటుంబం, అన్న పరిధులకు అతీతంగా ఆలోచించినప్పుడు తప్ప, మన సాధారణ మనసులకు ఇది బోధపడదు.

**వసుధైక కుటుంబకం**

ఈ విశ్వాన్ని మొత్తం మన కుటుంబంగానే భావించి ఇతరులకు సహాయపడే పని చేస్తే, మన కోసం మనం చేసుకొన్నప్పటి కంటే ఎక్కువ ఆనందం కలుగుతుంది. భగవాన్ అన్నట్లు అలాంటప్పుడు, ప్రభువే మన బాగోగులు చూసుకుంటాడు గనుక, మన కోసం, మనం శ్రమ పడనక్కర లేదు. అనుకోని విధంగా ఇతరులు మనకు సాయపడతారు, ప్రతిగా మరేదీ మన

నుండి ఆశించరు. ఇలాంటి పవిత్రమైన ఉద్దేశం ఊరికే వుంటేనే చాలదు, ఆచరణలో పెట్టాలి. ఏ ప్రతిఫలమూ ఆశించకుండ అలాగ నడుచుకొని చూపినవారు ఇద్దరు - ఒకరు రామదాసు హనుమంతుడు, ఇక ఇటీవలి కాలంలో మహాత్మాగాంధీ.

రామభక్త హనుమాన్‌ను ధ్యానిస్తే బుద్ధి, బలం, యశస్సు, కీర్తి, ధైర్యం, నిర్భయత్వం, అరోగత, అజాడ్యం, వాక్పటుత్వం లభిస్తాయి. హనుమంతుడికి అవి అన్నీ ఇవ్వగలిగిన శక్తి ఎలా వచ్చింది? అరోగత అంటే అసలు జబ్బులే రాకుండ వుండడమని కాదు. అలాంటివి వచ్చినప్పుడు వాటిని తట్టుకునే శక్తిని ఇస్తాడు. రామాయణం మొత్తంలో హనుమంతుడు తన కోసం మాత్రమే ఏ పనినీ తాను చేసుకున్నట్లు దాఖలాలు ఎక్కడా లేవు. త్యాగం అంటే అది. తనను తాను ఎల్లప్పుడు రామదాసునిగా ప్రకటించు కున్నాడు. తన స్వామి కోసం అత్యంత ప్రమాదకరమైన పనిని ధైర్యంతో సాధించి, శత్రు రాజ్యాన్ని కష్టాలను లక్ష్యం చేయకుండ చేరి, సీతమ్మ తల్లిని కనుగొని వచ్చాడు. అలా వచ్చినవాడు ఆ సువార్తను స్వామికి తెలపడంలోను, ఎంతో వివేకం చూపాడు. తన సాహసకృత్యాల వివరణను పక్కకు పెట్టి, తన స్వామి పత్నిని గురించి తెలిపే విషయంలోను, వివేచనతో, ''దృష్ట్వా సీతా'', 'చూశాను సీతను' అని మొదలు పెట్టాడు. మొదట 'సీత' అని ఉచ్చరిస్తే, శ్రీరాముడు ఏ దుర్వార్తను వినవలసి వస్తుందోనని అనుకొని ఏమౌతాడో అన్న భావన హనుమంతునిలో కలిగిందంటే, ఆయన స్వామి భక్తి పరాయణత ఏ స్థాయిలో వుండేదో

తెలుస్తుంది. అలాంటి భక్తుని పట్ల శ్రీరాముడు ఎంతో ఉదారంగా అప్పటి తన పరిస్థితిలో ఇంకేమి ఇవ్వగలనని అంటూ, హనుమంతుడిని ఆత్మీయంగా కౌగలించుకొన్నాడు. భక్తునికి స్వామి నుండి అంతకు మించిన పారితోషికం వుంటుందా? శబరి విషయంలో కూడ శ్రీరాముడు తాను ఎంత భక్తపరాధీనుడో చెప్పకనే చేసి చూపాడు.

ఇక తన కోసం ఏదీ ఆశించకుండ అహర్నిశలూ, దేశం కోసం, దేశ దాస్య విముక్తి కోసం శ్రమపడిన మహాత్ముడు గాంధీజీ. విదేశీయ అక్రమ ఆక్రమణను ధైర్యంగా ఎదుర్కొని, శాంతియుత మార్గంలో అహింసను మాత్రమే ఆయుధంగా ఉపయోగించి, మొత్తం ప్రజానీకాన్ని ఒక్క త్రాటిపై నిలిపిన ఘనుడు. మన దేశంలోని పేద ప్రజల పక్షాన నిస్వార్థంతో నిరంతరం నిలబడిన కారణంగానే, ప్రజలు ఒక్కుమ్మడిగా ఆయన వెంట నడిచి ప్రాణ త్యాగాలకు కూడ సిద్ధపడ్డారు. నిస్వార్థ సేవ అలా విజయాన్ని సాధించి పెట్టింది. స్వతంత్రం సాధించిన తరువాత కూడ ఆయన ఏ పదవినీ ఆశించలేదు.

అందరూ స్వాతంత్ర్య విజయోత్సవాలను సంబరంగా జరుపు కుంటున్న సమయంలో పశ్చిమ బెంగాల్‌లోని గ్రామాలను నడక తోనే సందర్శిస్తూ మతకల్లోల బాధితులను ఓదార్చే కార్యంలో నిమగ్నులై ఉన్నారు. తరువాత హత్య చేయబడిన క్షణంలో కూడ నిరంతరం తమ పెదవులపై నిలిచివుండే రామనామాన్ని విడ నాడలేదు. “హే రామ్!” అంటూ తనువు చాలించిన మహాత్ముడు

రామనామ జప మహాత్మ్యం వల్లనే మరణ భయం లేకుండ ఉండగలిగారు. తమకు స్వంత రక్షకులను ఏర్పాటు చేస్తామన్న వారి సలహాను సున్నితంగా తిరస్కరించి, సమయం ఆసన్న మైనప్పుడు ఏ మానవ రక్షణ కూడ కాపాడలేదన్నారు. ఐన్‌స్టీన్ వంటి గొప్పవారి ప్రశంసలను అందుకొన్నారు.

ఈనాటికీ, హరిద్వార్, ఋషీకేశ్ వంటి పుణ్య ప్రదేశాలలో మునులు, ఋషులు, పరహితమే పరమధర్మమన్న త్యాగనిరతితో, ఎందరో ఆత్మజ్ఞానం, లోక కల్యాణం కోసం, నిస్వార్థ సమభావనా తుల్యతతో, తపస్సు చేస్తూనే వున్నారు. అందుకే మాక్స్‌ముల్లర్ వంటి పండితుడు ఈ దేశ వాతావరణంలో పవిత్రత వుండడం వల్లనే, వేదాలు ఉపనిషత్తులు తెలిసిన ఆధ్యాత్మిక వేదాంత భావాలతో భారతభూమి విలసిల్లుతోందన్నారు.

**రాజఠీవితో, పవిత్రంగా మెరిసిపోయే మృగరాజమా! నిన్నెవరు చేరగలరు! నీ పంజా నుండి ఎవరు తప్పించుకోగలరు. ఓ సార్వభౌమా! నీ బారిన పడటం ముదావహమే. వేట తరువాత అమృతమయమైన నీ నోటితో విందారగిస్తావు కదా! నన్ను విడవకు ప్రభూ! పూర్తిగా ధ్వంసం చేసేయి - నేను నీ నుండి జారిపోతే ఎల్లప్పుడూ సిగ్గుపడే విధంగా రాలిపోతాను.**

*(శ్రీ సి.ఎస్. బాగి - శ్రీరమణ మహర్షితో ముఖాముఖి)*

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు
# ప్రొ॥ శివమోహన్ లాల్

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర ప్రొఫెసరు, ఉర్దూ విద్వాంసుడు అయిన ప్రొ॥ శివమోహన్ లాల్ శ్రీ రమణ భగవాన్ గురించి మొదటిసారి ఒక సహోద్యోగి నుండి విన్నారు. తరువాత 'హిందూ' పత్రికలో శ్రీ భగవాన్ జీవితాన్ని, బోధలనూ వివరిస్తూ ఒక వ్యాసం ప్రచురితమైంది. అందులో శ్రీ భగవాన్ ఫోటో కూడ ఉంది. ఒక మిత్రుడు ఆ విషయం చెప్పినప్పుడు కూడ ప్రొ॥ లాల్ ఏమీ స్పందించలేదు. ఆనాటి సాయంత్రం ఆయన ఇంటికి వెళ్ళి స్నానానికి వెళ్ళబోతే, స్నానాల గదిలో శ్రీ భగవాన్ కూర్చునివున్నట్లు చూసి ఆశ్చర్యపోయారు. పేపర్లో ముద్రించబడిన తీరులోనే కూర్చున్నట్లు కనిపించడంతో సంశయాలు తీరిపోయి, అంతులేని సంతోషం కలిగింది. భగవాన్ పట్ల ఆకర్షితులయ్యారు. ఆయన కుటుంబ సభ్యులు కూడ శ్రీరమణ భక్తులే.

తాము కన్న దివ్య దర్శనం గురించి ప్రొ॥ లాల్ స్వామి చిన్మయానందకు చెబితే, స్వామి తిరువణ్ణామలై వెళ్ళి శ్రీ భగవాన్ దర్శనం చేసుకోమని సలహా ఇచ్చారు. 1938 సం॥లో మొదటి సారి తిరువణ్ణామలై వెళుతూ ఆయన తీసుకెళ్ళదలచిన పళ్ళు రైలులో పడిపోవడంతో శూన్యహస్తాలతో భగవాన్ దర్శనం చేసుకొన వలసి వచ్చినందున చాలా బాధపడ్డారు. అప్పుడూ, ఆ తరువాతి

ప్రతి దర్శనంలోను, భగవాన్ సన్నిధిలో ఆయన ఆనందమయ స్థితిలో వుండేవారు. భగవాన్‌కు సాధ్యమైనంత దగ్గరలో కూర్చునే ప్రొ॥ లాల్ కళ్ళ నుండి భాష్ప జలాలు కారుతూనే ఉండేవి. ప్రొ॥ లాల్ దంపతుల కోరికపై సర్వాధికారి చేయించిన భగవాన్ పటాన్ని మహర్షి నుండి స్వీకరించినప్పుడు వారి ఆనందానికి హద్దులు లేవు. ఫోటో అడుగున భగవాన్ స్వీయ హస్తాలతో వ్రాయబడిన ఒక శ్లోకం ఉండడం మరింత సంతోషం కలిగించింది.

ఒకనాటి ఉదయం ప్రొ॥ లాల్ వర్షం పడుతున్నప్పటికి గిరి ప్రదక్షిణకు సిద్ధమై భగవాన్ వద్దకు వెళ్ళి చెప్పగా వారు ''సరి, సరి'' అన్నారు. ప్రొ॥ లాల్ బయటికి వచ్చేసరికి ఒక వ్యక్తి గొడుగుతో సిద్ధంగా ఉన్నాడు. భక్తుల పట్ల శ్రీ భగవాన్ చూపే అక్కర గురించి కృతజ్ఞతతో తలచుకొన్నారు.

ప్రొ॥ లాల్ ''హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ'' రచనను ఉర్దూలోకి అనువదించారు. ఆ పుస్తకాన్ని చూచి భగవాన్ ప్రొ॥ లాల్‌ను ''నేను ఎవరు'' అనే రచనను కూడ ఉర్దూలోకి అనువదించమన్నారు. పూర్తి చేసిన తరువాత ఆ అనువాదాన్ని ఎంతో ఉత్సాహంగా చదివారు. ఆ తరువాత కొద్దిసేపటికే భగవాన్‌చే ఆశ్రమం నుండి కబురు రావడంతో అక్కడ మళ్ళీ శ్రీమతి తల్యార్ ఖాన్ గారి సమక్షంలో దానిని ప్రొ॥ లాల్ చదవడం జరిగింది. ఆవిడ ఆ రచనను మెచ్చుకుని, ''ది మహర్షీస్ గాస్పెల్'' పుస్తకాన్ని కూడ ఉర్దూలో అనువదించమన్నారు. అదిగాక ఆయన ''ది మహర్షి అండ్ హిస్ మెసేజ్'' అనే రచన కూడ చేశారు.

ప్రా॥ లాల్ శ్రీరమణ కేంద్రం యొక్క సభ్యులు. కేంద్ర సత్సంగాలకు హాజరై భగవాన్ జీవితం, బోధనల గురించి ఇతర భక్తులు అడిగిన సందేహాలను తీర్చేవారు. ఆధ్యాత్మిక అంశాల గురించి సభ్యులతో చర్చించేవారు. తమ గృహంలో క్రమం తప్పకుండ సత్సంగాలను ప్రతివారం ఏర్పాటు చేస్తుండే వారు. భగవాన్ గురించిన ప్రసక్తి, స్మృతులను, వివరించే ప్రతిసారి, ప్రా॥ లాల్ కళ్ళ నుండి నీరు ఉబికి వచ్చేవి. సత్సంగంలో ఒకసారి కేంద్ర భక్తులు కృత్తివాసన్‌గారు ప్రా॥ లాల్‌ను కలుసుకున్నారు. ఆయన మాతృభాష తమిళమని తెలుసుకున్న ప్రా॥ లాల్ ఎంతో ఉద్వేగానికి గురి అయ్యారు. కారణం ఆయన భగవాన్ బోధనలు, తమిళంలో అద్వైత గ్రంథాలను చదువగల భాగ్యవంతులై నందుకు పరవశించారు. భగవాన్ కృపకు పాత్రులైన ధన్యజీవులు ప్రా॥ లాల్ దంపతులు.

(మూలం: శ్రీ రమణ మహర్షితో ముఖాముఖి     సేకరణ: మల్లాది ఫణిమాల)

**అరుణాచల రమణునితో నేనెంతో దూరం పయనించాను నిజమే. యోగులనీ, రాజులనీ, మహారాణులనీ, సౌందర్య వంతులనీ, విజ్ఞులనీ, మహనీయులనీ చూచాను - కాని అరుణాచల సమీపాన ఆశ్రమంలో మాత్రమే - నేనున్నాను, నేనున్నాను! అన్నదే నిష్కళంకమైన ఆనందమని తెలుసు కున్నాను.**

*(గ్రాంట్ డఫ్ కవితాభావం - శ్రీరమణ మహర్షితో ముఖాముఖి)*

# శ్రీ రమణ దివ్య సుచరిత గేయ నామావళి

- ఓబళాపురం రామప్రసాద్

రమణ మహర్షి శ్రీరమణా, వేంకటరామన్ శ్రీరమణా
అళఘు, సుందరంలకు శ్రీరమణా, జన్మించినావు శ్రీరమణా
పదహారేళ్ళకె శ్రీరమణా, నేనెవరంచూ శ్రీరమణా
ఈ పరమ రహస్యం శ్రీరమణా, సులువుగ నేర్చిన శ్రీరమణా
॥ర.మ॥

పెరియ పురాణం శ్రీరమణా, చదివితివీవూ శ్రీరమణా
మధురా నగరిలో శ్రీరమణా, మీనాక్షి దర్శన శ్రీరమణా
సాధన శిల్పా శ్రీరమణా, అభినవ యోగీ శ్రీరమణా
అరుణాచలములో శ్రీరమణా, తీవ్రతపముతో శ్రీరమణా
॥ర.మ॥

అంతర్ముఖుడై శ్రీరమణా, ఆత్మ నిష్ఠలో శ్రీరమణా
యోగిపుంగవా శ్రీరమణా, ఆత్మ సాధకా శ్రీరమణా
నిరాడంబరా శ్రీరమణా, కౌపీన ధారీ శ్రీరమణా
భూగర్భాన శ్రీరమణా, పాతాళ గుహలో శ్రీరమణా ॥ర.మ॥

ధ్యానధ్యాసా శ్రీరమణా, బ్రాహ్మణ స్వామీ శ్రీరమణా
వినాయకాశ్రయ శ్రీరమణా, చిన్నస్వామిగ శ్రీరమణా
"గురుముత్త" వాసీ శ్రీరమణా, బంధు త్యాగీ శ్రీరమణా
బంధ విమోచన శ్రీరమణా, మౌనవ్రతుడా శ్రీరమణా
॥ర.మ॥

అరుణగిరి నిలయా శ్రీరమణా, గిరిగుహవాసా శ్రీరమణా
గిరిప్రదక్షిణ శ్రీరమణా, విలువను తెలిపిన శ్రీరమణా
బ్రహ్మజ్ఞానీ శ్రీరమణా, సర్వభక్తహిత శ్రీరమణా
సర్వదేశనుత శ్రీరమణా, సకల సమదర్శా శ్రీరమణా ॥ర.మ॥

సుజ్ఞానదాతా శ్రీరమణా, స్థితప్రజ్ఞుడా శ్రీరమణా
అద్వైత తత్త్వా శ్రీరమణా, ఆశ్రిత రక్షా శ్రీరమణా
కావ్యకంఠనుత శ్రీరమణా, కవితా కౌశల శ్రీరమణా
అక్షరమణమాల శ్రీరమణా, ఉన్నది నలుబది శ్రీరమణా ॥ర.మ॥

మధుర కవితలు శ్రీరమణా, భక్తుల కోసం శ్రీరమణా
మాతోద్ధారక శ్రీరమణా, సర్వరక్షకా శ్రీరమణా
బాలప్రేమిత శ్రీరమణా, నిత్యానందా శ్రీరమణా
సంకటహరణా శ్రీరమణా, అద్భుతచరితా శ్రీరమణా ॥ర.మ॥

చతురభాషణా శ్రీరమణా, ఉపదేశామృత శ్రీరమణా
నేనెవరనే శ్రీరమణా, మౌలిక చింతన శ్రీరమణా
ఆత్మవిచారణె శ్రీరమణా, నీ బదులొకటే శ్రీరమణా
వెండితెర వెనుక శ్రీరమణా, వెలుగులు చూపిన శ్రీరమణా ॥ర.మ॥

అహం వర్జితా శ్రీరమణా, అజ్ఞానాంతక శ్రీరమణా
బరువు బాధ్యతలు శ్రీరమణా, శరణాగతితో శ్రీరమణా
దేవుడు చేకొను శ్రీరమణా, అని నీవంటివి శ్రీరమణా
ధర్మగ్లానితో శ్రీరమణా, నీబోటి జ్ఞానీ శ్రీరమణా ॥ర.మ॥

అవతరించునూ శ్రీరమణా, తరింపజేయును శ్రీరమణా
తీవ్ర రుగ్మత శ్రీరమణా, నిను బాధింపదు శ్రీరమణా
చరమావస్థలో శ్రీరమణా, ప్రశాంత వదనం శ్రీరమణా
కరుణాదృష్టితో శ్రీరమణా, ఆఖరి శ్వాసతో శ్రీరమణా
॥ర.మ॥

ప్రశాంతముగా శ్రీరమణా, యథార్థస్థితికి శ్రీరమణా
చేరినావనీ శ్రీరమణా, నీ కాంతిపుంజము శ్రీరమణా
తెలిపెనందరికి శ్రీరమణా, కారణజన్మా శ్రీరమణా
ఊహాతీతా శ్రీరమణా, ఉత్తమోత్తమా శ్రీరమణా ॥ర.మ॥

కమండలధారీ శ్రీరమణా, కరుణాసాగర శ్రీరమణా
మంగళచరణా శ్రీరమణా, మహిమాన్వితుడా శ్రీరమణా
అఖండ ప్రతిభా శ్రీరమణా, సర్వజ్ఞా హే శ్రీరమణా
సౌలభ్య సౌశీల్య శ్రీరమణా, సుగుణాభరణా శ్రీరమణా
॥ర.మ॥

పరమపావనా శ్రీరమణా, పవిత్రచరితా శ్రీరమణా
నిరంజనాత్మా శ్రీరమణా, నిర్వికల్పుడా శ్రీరమణా
నిష్కళంకా శ్రీరమణా, నిరుపమయోగీ శ్రీరమణా
॥ర.మ॥

ఆదర్శమూర్తీ శ్రీరమణా, అద్వితీయుడా శ్రీరమణా
శాంతస్వరూపా శ్రీరమణా, శరణం శరణం శ్రీరమణా
మర్త్య రూపాన శ్రీరమణా, అమరుడవీవు శ్రీరమణా ॥ర.మ॥

సర్వం శ్రీరమణార్పణమస్తు

# జిన్నూరు శ్రీ నాన్నగారు

- కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

భగవంతుడు శాస్త్రాలలో ఉన్నాడని శాస్త్రాలలో చెప్పలేదు. నీ హృదయంలోనే ఉన్నాడు అని శాస్త్రం చెబుతోంది. శాస్త్రం మార్గాన్ని సూచిస్తుంది. భగవంతుని కోసం శాస్త్రంలో వెదకుతున్న భక్తులను హృదయంలో వెదికేటట్లు చేయడానికి భూమి మీదకు వచ్చిన అవతారం "శ్రీరమణావతారం" అని ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన మహానుభావుడు శ్రీ నాన్నగారు. ఆ వెదకడం ఎలాగో నిర్దేశించి చెప్పడానికి 'భగవాన్ రమణ మహర్షి' అవతరించారని శ్రీ నాన్నగారు తరచూ చెప్పేవారు. శ్రీరమణ మహర్షి శిష్యులైన శ్రీ పళనిస్వామియే తిరిగి శ్రీ నాన్నగారుగా జన్మించారని వేల్పూరు స్వామి చెప్పారు. శ్రీ నాన్నగారు కూడ తమ ప్రసంగాలలో తమకు పూర్వజన్మలో విరూపాక్ష గుహవద్ద భగవాన్‌తో అనుబంధం ఉందని అంగీకరించడమే దీనికి నిదర్శనం.

జనవరి, 1959లో మొదటిసారిగా తమ 25వ ఏట తిరువణ్ణామలైలోని శ్రీరమణాశ్రమాన్ని దర్శించారు. ఆ రోజు నుండి తమ తుది శ్వాస వరకు శ్రీరమణ తత్వాన్ని ప్రపంచమంతట వ్యాప్తి చేయడానికి తమ జీవితాన్ని అంకితం చేశారు. వారి జీవితంలోకి శ్రీరమణులు ప్రవేశించడం చాలా విచిత్రంగా జరిగింది. నాన్నగారికి 23 సం॥ వయస్సున్నప్పుడు ఒక రాత్రి స్వప్నంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడు దర్శనమిచ్చి, చాలా ఆప్యాయంగా చూస్తూ ఆశీర్వదించారు. ఆ పై కొంతకాలానికి జిన్నూరులోని లైబ్రరీలో 'భారతదేశంలో జన్మించిన 10 మంది మహాత్ములు' అన్న చిన్న ఆంగ్ల పుస్తకాన్ని చదువుతున్నప్పుడు అందులో 7వ పేరుగా రమణ

మహర్షి పేరును చూసిన నాన్నగారి మనసంతా ఆనందంతో నిండి పోయింది. 'శ్రీరమణ మహర్షి' అన్న మరో పుస్తకంలో మహర్షి ఫోటోను చూసి, ఆరుమాసాలకు పూర్వం తమకు స్వప్నంలో దర్శనమిచ్చిన వృద్ధ బ్రాహ్మణుడే రమణమహర్షి అని గుర్తించారు. యావత్ ప్రపంచానికి ఒక వరంగా శ్రీ మహర్షిని పరమేశ్వరుడు ప్రసాదించాడని, భారతదేశపు ఆధ్యాత్మిక ఆకాశానికి మహర్షి సూర్యునివంటి వాడని, ఆ పుస్తకం చదివిన క్షణంలోనే గాఢంగా విశ్వసించారు.

"నేను కావాలని భగవాన్‌ను నా జీవితంలోకి తెచ్చుకోలేదు. ఆయనే నన్ను తీసుకొని ఈ జన్మలో కృతార్థుడిని చేశారు" అని శ్రీ నాన్నగారు అన్నారు. "భగవాన్ శరీరంలో ఉన్నా లేకపోయినా నాకేమీ భేదం లేదు. వారితో కలసి జీవించినవారి కంటే, ఆయన హృదయానికి నేనే ఎక్కువ దగ్గరగా ఉన్నాననిపిస్తుంది" అని పరవశంతో అనేవారు.

1934 సెప్టెంబర్ 23న పశ్చిమ గోదావరి జిల్లాలోని 'కొమ్మర' అనే గ్రామంలో ఆధ్యాత్మికతను పుణికిపుచ్చుకున్న కుటుంబంలో శ్రీ నాన్నగారు జన్మించారు. వారి తల్లి శ్రీమతి రాజాయమ్మ గారు, తండ్రి శ్రీ సూర్యనారాయణ రాజుగారు. వారి అసలు పేరు శ్రీ భూపతిరాజు వెంకట లక్ష్మీ నరసింహ (బి.వి.ఎల్.ఎన్) రాజుగారు. స్వగ్రామం జిన్నూరు. కాలక్రమంలో 'జిన్నూరు నాన్నగారు' గా ప్రఖ్యాతి చెందారు. జ్ఞాని అయిన అమ్మమ్మ సీతాయమ్మ గారి ప్రభావం శ్రీ నాన్నగారిపై ఎక్కువగా ఉండేది. అందుకే కాబోలు వారు తమ చిన్న వయసులోనే భగవానుల అనుగ్రహానికి పాత్రులయ్యారు. తమ 20వ ఏట అమ్మమ్మగారితో ఋషీకేశ్

వెళ్ళినప్పుడు అక్కడి స్వామి శివానంద నాన్నగారిని 'బి గుడ్, డూ గుడ్' అని ఆశీర్వదించారు. చివరిదాకా నాన్నగారు ఆ సూత్రాన్ని పాటించారు.

1982 సం॥లో అరుణాచలంలోని శ్రీరమణాశ్రమంలో ఉండగా భగవాన్ అనుగ్రహంతో శ్రీ నాన్నగారు ఆత్మానుభూతిని పొందారు. దేశంలోనే కాకుండ విదేశాలంతటా అందరికీ అర్థమయ్యే రీతిలో తేలిక భాషలో శ్రీరమణ తత్వాన్ని బోధించి వేలకొద్ది భక్తులు సులువుగా ఆధ్యాత్మిక అభివృద్ధి చెందడానికి తోడ్పడ్డారు. నిరంతరం తమ ఇంటి ప్రాంగణంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించి, వాళ్ళ సందేహాలను తీర్చి అనుగ్రహాన్ని పంచి భక్తులను శాంతి మార్గంలో పయనింపజేయడానికి కృషి చేశారు. భగవాన్ యొక్క ఆత్మ తత్వాన్ని ప్రచారం చేయడం నా జీవితంలో ఒక భాగం కాదు, అదే నా జీవితం అని శ్రీ నాన్నగారు అనేవారు. భగవాన్ బోధనలను మరింత వ్యాప్తి చేయడం కోసం ''రమణ భాస్కర'' అనే మాసపత్రికను స్థాపించారు. భక్తుల అంతఃకరణాన్ని శుద్ధిచేసి వాళ్ళను సంస్కారవంతులుగా చేసే శక్తి వారి మౌనంలో దాగుందని భక్తుల నమ్మకం.

జిన్నూరు గ్రామంలో రమణ కేంద్రాన్ని స్థాపించి, సత్సంగాలు ఏర్పాటు చేసి, గ్రామాన్ని ఆధ్యాత్మికపరంగా తీర్చిదిద్దారు. అరుణాచలంలో, రమణాశ్రమం దర్శించే భక్తుల సౌలభ్యం కోసం, అక్కడ 'ఆంధ్రాశ్రమం', 'శ్రీనాన్నగారి ఆశ్రమం' అనే పేర్లతో రెండు ఆశ్రమాలను స్థాపించారు. ఉన్నత ఆధ్యాత్మిక గురువే కాకుండ శ్రీ నాన్నగారు గొప్ప మానవతావాది కూడా. ఏ మెప్పు ఆశించక సామాజిక సేవలో పాల్గొనేవారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం,

అక్షరజ్యోతి కార్యక్రమాలలో రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికై కృషి చేశారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు, వృద్ధాశ్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

శ్రీ నాన్నగారు దేహాన్ని విడువడానికి ముందు మూడు నెలల కాలంలో కూడ తమకున్న శారీరక బాధలను లెక్కచేయకుండ, విలక్షణము, అసామాన్యము అయిన ఆధ్యాత్మిక బోధ చేశారు. వారి చివరి రోజులలో తమను చూడడానికి వచ్చిన పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామి వారితో మాట్లాడుతూ స్వామి చేపట్టిన కార్యక్రమాలను మెచ్చుకొని శుభాకాంక్షలు అందజేశారు. వేల్పూరు ఆశ్రమం నుంచి కొందరు భక్తులు వచ్చి, శ్రీ పళనిస్వామి గురించి ముద్రించబడిన పుస్తకాన్ని శ్రీ నాన్నగారికి ఇచ్చారు. ఆ పుస్తకం అట్టపైన రమణులు, పళనిస్వామి కలిసివున్న ఫోటోను చూసి చిరునవ్వుతో ప్రేమగా తమ హృదయానికి హత్తుకున్నారు.

భక్తులు వారి బాధలను అనుభవించలేక శ్రీ నాన్నగారిని శరణాగతి చెంది వేడుకొనడంతో అవి అన్నీ సేకరించి తాము దేహాన్ని విడిచే సమయంలో వారు తమ దేహంతో ఆ బాధలను అనుభవించడం వారి దయకు పరాకాష్ఠ. ‘‘దేహం ఉన్నా, లేక పోయిన భక్తులతో నా అనుబంధం ఎప్పటిలాగానే ఉంటుంది’’ అని శ్రీ నాన్నగారు స్వయంగా చెప్పేవారు. మరొక 5 రోజులలో దేహాన్ని విడుస్తానని వారు ముందుగానే జోస్యం చెప్పిన విధంగా 2017 సం॥ డిసెంబర్ 29న, 84 సం॥ల వయస్సులో అతి పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ నాన్నగారు దేహాన్ని విడిచి శ్రీరమణులలో ఐక్యమయ్యారు.

*ఆధారం: 'సద్గురు శ్రీ నాన్నగారు' పుస్తకం, రమణ భాస్కర ప్రవచనాలు*

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## దివ్య పరిపాలకుడు

శాస్త్ర పూజ బహు విశిష్ఠమయినది. ఆ పేరు వింటేనే ఒళ్ళు పులకరిస్తుంది. మనస్సు ఉత్తేజముతో నిండిపోతుంది. సాకార, నిరాకార రూపములూ, జ్ఞానమూ, కరుణా; మహా దేవుడూ, మహా విష్ణువూ; శివుడూ-శక్తీ; అనంతమూ-పరిమితమూ; భిన్నత్వము నుండి ఉత్పన్నమగు ఏకత్వమూ - తత్ఫలితమయిన స్వరూప జ్ఞానమూ - ఇవన్నీ మన మనోనేత్రములకు గోచరిస్తాయి. ఏకత్వము వెనుక నుండు భిన్నత్వములన్నియూ వివిధ రూపములే కాని మూలము వేరు కాదని స్పష్టమవుతుంది. ఈ మహా సత్యము తెలుసుకొని సంసార బంధముల నుండీ విముక్తులము కావలెనని ఆ పరమేశ్వరుని ముద్దు బిడ్డ మనకు పిలుపునిస్తున్నారు.

ఈ ఏకత్వములోనే మన నిజ స్వరూపము మనకు గోచరిస్తుంది. శివ-శక్తుల అభిన్నత్వము తెలియగానే మన మానసిక అంధకారమును పోద్రోలు పరమాత్ముడు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దర్శనము మనకు లభించును. శివకేశవుల ఏకత్వము మనము గ్రహించగానే, మనకు శుభప్రదములనన్నిటినీ ప్రసాదించు శాస్త్ర దర్శనము మనకు అనుభవైక్యమగును.

శ్రీ మహావిష్ణువు తన మాయతో తనను తాను మరుగు పరుచుకొని, జీవులను కర్మ మార్గమునకు ప్రోత్సహించి వారి పురోగతికి దోహదపడుతున్నారు. వారి పురోగతికి పరిపక్వత కలుగగానే తనను మరుగు పరచు తెరను తొలగించి సాధకులలో నాటుకు పోయిన అజ్ఞానమునంతనూ (హృదయ గ్రంథిని) నిర్మూలించెదరు. సంశయములన్నీ తొలగి పోవును. జీవాత్మ పరమాత్మలో కలిసి పోతుంది.

శాస్త్ర కరుణ అంతా యిక్కడే మనకు తెలుస్తుంది. మనకు బోధించేదీ, మనతో మాట్లాడేదీ, దివ్య జ్ఞానాన్ని ప్రసాదించేదీ, భౌతిక ప్రపంచానికీ, పరబ్రహ్మ తత్వానికీ మనతో సంబంధము యెరుక పరిచేదీ ఆయనే. శివ కేశవుల ఏకత్వమునకూ, శివ శక్తుల అభిన్నత్వమునకూ మూల పురుషుడాయనే. ఆయనే హయగ్రీవుడు. గురు గోవిందులాయనే. వారే దక్షిణామూర్తి. గురువూ, ఆత్మా, పరమేశ్వరుడూ అన్నీ ఆయనే.

శ్రీ భగవాన్ బోధనల సారాంశము నుండి మనము గ్రహించు కోవలసిన ధర్మ-శాస్త్ర వ్యాఖ్యానమూ, సారమూ యిదే.

## రిభు గీత

రిభువు ఒక మహా ఋషి. తేజో బిందోపనిషత్తు, నారద పరివ్రాజకోపనిషత్తు, వరాహోపనిషత్తు మొదలగు ఉపనిషత్తులలో వారి పేరు ప్రస్తావించబడుతుంది. సాక్షాత్తూ పరమాత్ముడి వద్ద నుండి దివ్యజ్ఞానాన్ని పొందిన మహాపురుషుడాయన. తను పొందిన జ్ఞానాన్ని వారు నిదాఘ మహర్షి వంటి శిష్యులకు బోధించారు.

ఈ బోధనలే రిభుగీతగా రూపందుకున్నవి. రిభు గీత 'శివ రహస్యం'లో భాగమయిననూ, యీ భాగము సంస్కృతములో ముద్రితము కాలేదు. దీనిని అందరికీ అర్థమయ్యే సరళమైన తమిళంలో, శ్రీ లోకనాథ స్వామిగారు పద్యరూపంలో అనువదించారు. వీరినే భిక్షు శాస్త్రిగారు అని కూడా పిలిచే వారు. ఈ తమిళానువాదము శ్రీ భగవాన్ సన్నిధిలో తరచుగా చదవ బడేది. తేనమ్మగారు చదువుతుంటే చాలా ఉత్తేజపూర్వకముగా వుండేది. శ్రీ భగవాన్ చాలా సార్లు యీ గ్రంథ భాగములను ఉదహరించడము వల్ల, వారికి సంబంధించిన రచనలన్నిటిలోనూ రిభుగీత ప్రస్తావన వుండటం కద్దు.

నిదాఘునికి బోధించిన చాలా కాలానికి, ఆయన ఎలా వున్నాడో తెలుసుకోవాలనిపించింది రిభు మహర్షికి. చదువురాని ఒక గ్రామస్థుని వలె మారు వేషం వేసుకొని, నిదాఘుని వద్దకు వెళ్ళారు రిభువు. ఆ సమయంలో ఒక ఊరేగింపు జరుగుతూ ఉంది. అదేమిటని నిదాఘుని ప్రశ్నించారు రిభువు. ఏనుగు అంబారీలో మహారాజు ఊరేగింపుగా వెడుతున్నారని సమాధానమిచ్చారు నిదాఘులు. 'ఏది ఏనుగు? రాజు ఎవరు?'' అని తిరిగి ప్రశ్నించారు రిభువు. శిష్యుడు ''పైనున్నది రాజుగారు, క్రింద వున్నది ఏనుగు'', అని సమాధానం ఇచ్చాడు. 'పైన', 'క్రింద' అంటే ఏమిటో తెలియనట్లుగా నటించి, వాటి అర్థమడిగారు రిభువు. ఆ గ్రామస్థుని మూర్ఖత్వానికి విసుక్కొని, రిభు మహర్షి వీపు మీద కూర్చొని నిదాఘులు, ''నేను 'పైన' ఉన్నాను. నీవు 'క్రింద' వున్నావు'' అని విశదపరిచారు.

పాపమా 'గ్రామస్థునికి', 'నేను' 'నీవు' అను పదాలు కూడా అర్థము కాలేదు. వాటిని విశదపరచమని తిరిగి ప్రశ్నించారు. శిష్యునికి అప్పుడు జ్ఞానోదయమయినది. తనను ప్రశ్నించునది, సాక్షాత్తూ తన సద్గురువేననీ, తనను దీవించి, ఆత్మసాక్షాత్కారము ప్రసాదించు నిమిత్తమే వేంచేశారనీ, తెలుసుకొని వారికి సాష్టాంగ ప్రణామము గావించారు. రిభు మహర్షి ఎంతో కరుణతో శిష్యుని కుశలమూ, సాధనలో పురోగతీ తెలుసుకొని వారిని ధన్యులను గావించారు.

ఇది కథా వృత్తాంతము. శ్రీ భిక్షు శాస్త్రిగారు దీనిని అనువదించ డంలో కూడా ఒక విశేషమున్నది. రిభుగీతలో నిక్షిప్తమై వున్న శుద్ధ అద్వైతముతో ప్రభావితులైన శాస్త్రిగారు ఎట్టి భౌతిక, ప్రాపంచిక విషయములను గానీ, చివరకు భగవదవతారముల వునికిని కూడా గ్రహింప నిరాకరించారు. ఇవన్నియూ గొడ్రాలి కొడుకు వలే, కుందేటి కొమ్ము వలే, ఆకాశములో పుష్పముల వలే సత్య దూరములని భావించిరి. వారి నాస్తికతతో విసిగి పోయిన దేవతలు శాస్త్రిగారిని ఒక పరీక్షకు గురి చేశారు. వారిని అంధులను గావించి, నటరాజస్వామిని కీర్తిస్తూ కవిత్వము చెప్పిన తరువాతే వారికి దృష్టిని తిరిగి ప్రసాదించారు. సగుణ రూపమును నిరాకరించిన తన పాపానికి ప్రాయశ్చిత్త రూపముగా, రిభుగీతలో నున్న 44 అధ్యాయములలో, ప్రతి అధ్యాయాంతములో శ్రీ నటరాజస్వామిని కీర్తిస్తూ ఒక శ్లోకము వ్రాయవలసి వచ్చింది శాస్త్రిగారికి. (సశేషం)

# త్రిపుర రహస్య - హేమలేఖ వృత్తాంతం

(తిరువణ్ణామలై రమణాశ్రమం ప్రచురించిన 'త్రిపుర రహస్య' నుండి గ్రహించబడి శ్రీ రమణజ్యోతి, మార్చి, ఏప్రిల్, మే 2016లో ప్రచురించ బడిన వ్యాసాల తెలుగు అనువాదం)

మూలం: శ్రీ వి. కృత్తివాసన్ అనువాదం: శ్రీవత్సస

(ప్రాచీన భారతంలోని అద్వైత వేదాంత వ్యాఖ్యాన గ్రంథాలలో త్రిపుర రహస్య అతి గొప్పది. భగవాన్ తఋచు అందులోని విష యాలను గురించి చెబుతుండేవారు. జ్ఞాని దత్తాత్రేయునికి, పరశు రామునికి మధ్య జరిగిన సంవాదాలను ఇతవృత్తంగా చేసుకొని ఈ సంస్కృత గ్రంథ రచన సాగింది. ఆధ్యాత్మికపరంగా ఉన్నత స్థాయిని పొందడానికి ఆత్మ విచారణ ఒకటే మార్గమని దత్తా త్రేయుడు నొక్కిచెబుతాడు. రాకుమారి హేమలేఖ వృత్తాంతాన్ని వివరిస్తూ, ఆ పవిత్రమూర్తి యొక్క భర్త హేమచూడుడు ఆమె ద్వారా జ్ఞానాన్ని పొంది, అంచెలంచెలుగా పురోగమిస్తూ, సత్సంగం, వైరాగ్యం, ప్రయత్నపూర్వక నమ్మకం-కృప ఆధారంగా ఆత్మ విచారణ, నిర్వికల్ప సమాధి, జీవన్ముక్తిని ఒక జీవిత కాలంలోనే సాధిస్తాడు. రాకుమారుని ద్వారా ఇతర కుటుంబ సభ్యులు, రాజ్య ప్రజలు సర్వులు కూడ అదే సాధనా మార్గాన్ని అనుసరించి కృత కృత్యులవుతారు).

## వెగటుపుట్టని సుఖం

హేమలేఖ వృత్తాంత వివరాలు ఇలా వుంటాయి. హేమ చూడుడనే ఒక రాకుమారునికి, వేటకై అడవికి వెళ్ళినప్పుడు

అత్యంత సౌందర్యవతియైన ఒక యువతి తారసపడుతుంది. తొలిచూపులోనే ఆమెపై గాఢమైన ప్రేమలో పడిన రాకుమారుడు, ఆమె పెంపుడు తండ్రి అనుమతితో ఆమెను వివాహం చేసుకుంటాడు. ఆ క్రొత్త జంట విహార యాత్రలు చేస్తూ, ఎంతో హాయిగా గడుపుతుంది. ఆనందంగా వున్నట్లు కనిపించిన తన భార్య రోజులు గడచిన కొద్దీ, ప్రేమకలాపాలలో తనలాగ ఆసక్తి కనబరచకుండ సంసార జీవితం పట్ల విముఖత చూపుతున్నట్లు హేమచూడుడు గమనిస్తాడు. ఏదో తన లోకంలో తానుంటూ, పరిసరాలను పట్టించుకునేది కాదు. ఆమె మానసిక స్థితిని గురించి తెలుపమని హేమచూడుడు భార్యను గుచ్చి గుచ్చి అడిగాడు.

హేమలేఖ చిరునవ్వుతో ‘‘రాకుమారా! మిమ్మల్ని ప్రేమిస్తూనే వున్నాను. కాని జీవితంలో అత్యంత సుఖాన్ని ఇవ్వగలిగినది ఏది అన్న విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాను. ఎప్పటికీ వెగటు పుట్టని ఆ సుఖం ఏది? మీరు జాగ్రత్తగా గమనిస్తే ఏ రకమైన వస్తుసేకరణ కూడ ఎడతెగని ఆనందాన్ని ఇవ్వజాలదు. తన రాజ్యం, ప్రజలమీద సర్వాధికారాలు, సకల సంపదలు, వనరులు కలిగిన రాజు కూడ ఎన్నో చింతలలో మునిగి వుంటాడు. శాశ్వతమైన ఆనందాన్ని ఇవ్వగలిగినది ఏదీ ఎవరికీ లభించదని తెలుస్తోంది.

వ్యసనముతో ముడిపడి వున్నది ఎప్పటికి, సుఖమనిపించుకోదు. వ్యసనం రెండు రకాలు - శరీరం కలిగించే దుఃఖం, మనసు కలిగించే దుఃఖం. మానసిక సంబంధ దుఃఖం, శారీరక బాధల కంటే మరింత తీవ్రమైనది. అట్టి పరిస్థితుల్లో మొత్తం ప్రపంచం తనలాగే బాధపడుతూ, మనసు చెదిరిన స్థితిలో వున్నట్లు

భావించడం జరుగుతుంది. విశ్లేషించి చూస్తే, మానసిక క్షోభకు కోరికయే కారణమని మీకు బోధపడుతుంది. ఏదో ఒక కోరిక ఫలించడంతో లభించిన మానసిక విశ్రాంతిని సుఖమని భావించ డానికి లేదు. ఎందుకంటే, ఒక కోరికని తరుముకుంటూ మరెన్నో కోరికలు వరసకడుతుంటాయి. కోరికలు వ్యక్తి యొక్క అంతులేని కర్మలకు కారణమౌతుంటాయి.

"నేను సౌందర్యవతినని మీరు భావించి, నా అందం నుండి సుఖాన్ని పొందుదామని అనుకుంటూ వుంటారు. మీరు గమనించే సౌందర్యం మీ మనసులో ఇప్పటికే ఏర్పడిన ఒక మార్మికమైన భావన యొక్క పరావర్తనం మాత్రమే. ఏదైన అందమైన వస్తువు యొక్క భావన పదే పదే కలిగినప్పుడు మనసు దానికి ఒక రూపాన్ని ఆపాదిస్తుంది. క్రమంగా రూపం మరింత స్పష్టంగా అగపడుతూ ఆఖరుకు ఒక నిజమైన వస్తువుగా తోస్తుంది. నిరంతరమైన మానసిక ధ్యాసవల్ల దాని పట్ల ఆకర్షణ కలుగుతుంది. అంతటితో మనసు కలతపడి ఆ వస్తువును పొందాలన్న వాంఛను ఇంద్రియాల ద్వారా ప్రేరేపిస్తుంది. అలా మళ్ళీ మళ్ళీ మానసికంగా ఏర్పరచుకున్న చిత్తరువులే వస్తువు పట్ల మోహానికి కారణభూతమవుతాయి. మనసులో నిగూఢంగా వున్న కోరికయే ఒక వస్తువు అందంగా వున్నదన్న అభిప్రాయానికి మూలం. నిశ్చలమైన వ్యక్తిని కోరికలు ఊగిసలాడనీయలేవు".

## వైరాగ్య ధోరణి

రూపవతియైన తన భార్య జవాబును విన్న హేమచూడుడు అంతులేని ఆశ్చర్యానికి లోనయ్యాడు. మళ్ళీ మాట్లాడుతూ

హేమలేఖ, ''రాకుమారా, స్త్రీ, పురుషుల మధ్య శారీరక ఆకర్షణను గురించి ఆలోచించు. వీర్యం, అండాల సంయోగంతో ఏర్పడి, మాంసం క్రొవ్వులతో ఒక ఆకారాన్ని ఏర్పరచుకొని, లోపల ఎముకలతో, పైన చర్మంతో కప్పబడి, పిత్త కఫాదులు కలిగి, మలమూత్రాలతో నిండిన పాత్రలాగ వుండి, గర్భంలోనుండి జనించినది ఈ శరీరం. ఆలోచించు. దాని నుండి ఎలాంటి సుఖం కలుగుతుంది?'' అన్నది. ఈ సంభాషణతో హేమచూడుని వైఖరిలో మార్పు వచ్చింది. తన భార్య యొక్క తర్కపూర్వక భాషణకు ముగ్ధుడయ్యాడు. ఆలోచించిన కొద్దీ ప్రాపంచిక సుఖాల పట్ల అతనికి విరక్తి కలిగింది. పెక్కుసార్లు హేమలేఖతో ఇంద్రియ సుఖాల స్వభావం, వాటివల్ల శాశ్వత సౌఖ్యం కలగకపోవడమన్న విషయము గురించి చర్చించాడు. హేమచూడునిలో వైరాగ్య ధోరణి చోటు చేసుకుంది.

సుఖాలపై ఆసక్తి సన్నగిల్లినప్పటికి, పాత అలవాట్లు అవశేషాలుగా అంతరంగంలో వుండిపోయాయి. అందువల్ల రాకుమారుడు ఆనందం పొందలేకపోయినప్పటికీ, పూర్తిగా పాత వైఖరిని మార్చుకోలేక పోయాడు. ఈ రెండింటి ప్రభావాల మధ్య ఊగిసలాడుతుండేవాడు. ఒక రకమైన మానసిక వేదన అతనిని పీడించ సాగింది.

భర్తలో వచ్చిన మార్పును గ్రహించిన హేమలేఖ, ఎందుకు అతనిలో పూర్వపు ఉల్లాసం లేదని అడిగింది. అందుకు అతను ''హేమలేఖా! నీవు ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన విషయాల వల్ల నాలో అన్ని రకాల ఆనందాలు అడుగంటి పోయాయి. సుఖాన్ని ఏదీ ఇవ్వలేదని బోధపడింది. ఉరిశిక్షకు కాచుకున్న

వ్యక్తి లాగ అనిపిస్తూ వుందని వాపోయాడు. అది శుభ లక్షణంగా హేమలేఖ భావించింది. దైవ కృప అతనిపై ప్రసరిస్తున్నదని ఆమెకు అర్థమైంది.

## జ్ఞానుల అనుభవాలు మార్గదర్శకాలు

సాధనాక్రమంలో భర్తను మరొక పైమెట్టుకు తీసుకెళ్ళాలని హేమలేఖ నిశ్చయించుకుంది. సాధనలో అత్యున్నత శిఖరాన్ని చేరుకునేందుకు జ్ఞానుల వచనాలపై పూర్తి నమ్మకం పెంపొందించుకోవాలని చెప్పింది. మనుష్యులు అంతులేని చర్చల ద్వారా కాని లేదా గుడ్డి నమ్మకాలను పెంచుకొనడం వల్ల గాని తమ జీవిత కాలంలో లేదా ఆ తరువాత ఏమీ సాధించలేరని అన్నది. కాని ఆ రెండింటిలో రెండవ మార్గం ఫలదాయకం కావచ్చునని చెప్పింది. అదే సమయంలో తర్కం ముసుగులో రోజూ ఎదురయ్యే చర్చల బారిన పడకుండా జాగ్రత్త పడాలని అంది. హేమచూడుడు ''సఖీ, నీవు నమ్మకం, విశ్వాసాలు బాగా పని చేస్తాయని అంటున్నావు. కాని నేను నమ్మకాన్ని దేని మీద ఉంచాలి?'' అని అడిగాడు.

హేమలేఖ తన జవాబులో ''రాకుమారా! ఏదైతే మమ్మల్ని బాధలతో కట్టిపడేస్తుందో, దానిపై నమ్మకముంచరాదు. దుఃఖాన్ని కలిగించేది ఏదీ మంచిది కాజాలదు. సరియైన మార్గాన్ని ఎంచుకునేందుకు విచక్షణాశక్తి చాలా అవసరం. సారంలేని, వినాశకరమైన మీమాంసల జోలికి పోకుండ క్రియాశీలకమైన చర్చలను ఆధారంగా చేసుకుంటే మీరు తొందరగా లక్ష్యాన్ని చేరుకుంటారు. జ్ఞానుల అనుభవాలను మార్గదర్శకంగా పెట్టుకొని, దానికి

ఉత్సాహము, నిరంతర ప్రయత్నమూ జోడించాలి. భగవంతుని కృప పొందడం అన్నిటికంటే ముఖ్యం. దైవకృప లేకుండ మనసు కల్పించే భ్రమల నుండి బైటపడడం కష్టం. అందుకే, ప్రాథమిక దశలలో ఈ విశ్వకారకుడైన ఈశ్వరారాధన చేయక తప్పదు. అతని పట్ల భక్తిభావాన్ని కలిగివుండాలి. మతి భ్రమలను ఎదుర్కొనే శక్తి ఆయన ప్రసాదిస్తాడు. సూటిగా, ఏ అనుమానాలకు ఆస్కారం ఇవ్వకుండ ఆయనకు శరణాగతి చెందడం అవసరం. మీరు కోర నవసరం లేకుండ ఆయనే మీకు ఏది మంచిదో అది జరిగేలాగ చూస్తాడు. భగవంతుని పట్ల ప్రేమపూర్వకమైన అంకితభావాన్ని కలిగివుండడం అన్నిటికంటే ఉత్తమం, ఫలప్రదము అయిన మార్గం. నిరాకారుడు, సర్వోత్కృష్టుడు తన భక్తులపైని కృప వల్ల ఒక రూపాన్ని ధరిస్తాడు. శుద్ధ, నిష్కల్మష నిరాకారుడిని ఆరాధించడం ఉత్తమం. అలా చేయలేని పరిస్థితుల్లో ఏదో ఒక రూపాన్ని ఊహించుకుని ఆరాధన చేయవచ్చును'' అన్నది.

దైవకృప అవసరమన్న సత్యాన్ని గ్రహించిన హేమచూడుడు భక్తిపూర్వక ఆరాధనను తీవ్రతరం చేశాడు. క్రమంగా భగవత్కృపకు పాత్రుడయ్యాడు. అన్ని సుఖాలు, ఆనందాల పట్ల పూర్తిగా విముఖుడయ్యాడు. అతని మనసు మొత్తం సత్యాన్వేషణలో నిమగ్నమైంది. తన భార్య అనుభవిస్తున్న ఆ అపురూప మానసిక స్థితిని అందుకొనే మార్గమేమిటో తెలుపమని ఆమెను కోరాడు. అతడు ప్రశాంత మనస్కుడయ్యాడని గుర్తించిన హేమలేఖ మోక్షానికి అత్యుత్తమ ఆత్మవిచార మార్గాన్ని అతనికి తెలుప నిశ్చయించింది. *(సశేషం)*

# A Sloka For Invoking The Presence

S.Sankaranaryanan

The easiest way to progress on the path blazed out by the Maharshi's teachings is to open oneself to his influence, learn to invoke his presence and surrender oneself completely to that ineffable *sannidhya*. Opening itself is difficult. There should be sincere aspiration, first in the centre of one's being; and it should slowly but surely spread to the other parts of the being. Doubt and disbelief vitiate the opening. A constant awareness and sincerity are required for the purpose.

Then we have to invoke his Presence. How to do this ? If a person had already seen Bhagavan, had been the recipient of his grace, the thing is easy. A mere remembrance of the fact creates the favourable vibrations and one is able to relive the past experience and feel the presence of the Maharshi. But for those who had not the good fortune to have seen him in the body, his photographs, numerous and striking as they are, may not convey the significance of the living reality.

The *Tantra Shastra* has devised a method of invocation, more powerful than an ordinary human memory or the most moving pictorial record. The gods and goddesses are posited in the Supernal Ether, *paramam vyoma,* and they take names and forms to operate in this world constituted of name and form. Each deity has its own particular name, form and characteristics and it responds just like a person when called by name. Each deity has its own nada, lines of

vibration in the high supernals. The Rishi, the seer when he meditates on the Deity comes into contact with the particular lines of vibration that constitute the deity and is able to formulate in human language, the name, the form and the characteristics of the Deity. Such a formulation is what is usually known as Dhyana Sloka, an articulated piece in the form of verse for meditation on the Deity. The Dhyana Sloka is the voice of the seer, who has seen the vision and has recorded in words that line the living experience. Such a Sloka can only issue from divine inspiration and direct realisation. Thus for each deity there is one particular Dhyana Sloka, recognized and used by all those who contemplate on the chosen deity, because they are convinced that the import of the Sloka was directly realised by the great seer of the Tantra and articulated by him for the benefit of mankind. Such a Dhyana Sloka when uttered under proper conditions, becomes a vibrant vehicle through which the name, form and characteristics of the subject crystallize again and the Presence of the Deity is sensed immediately.

For invoking the presence of the Maharshi we have fortunately a Dhyana Sloka bequeathed to us by the great Vasishta Ganapathi Muni. This occurs in Sri Ramana Gita, amongst the verses which describe the characteristics of the Maharshi. (Ch18- 13).

Later, this verse with slight amendment was quoted as "Sri Ramana Dhyanam" by Sri Kapali Sastriar in his Sanskrit commentary Darpanam on the Maharshi's Arunachala Pancharatna. Out of the innumerable verses by so many

